# క్రిస్మస్ లోని ఆరాధనలు

## 1. కాపరుల ఆరాధన

- ఒకరినొకరు ప్రోత్సహించుకొని క్రీస్తుని ఆరాధించుటకు వెళ్లారు. లూకా 2:16
- త్వరగా వెళ్లి అనగా ఆరాధించుటకు ఆసక్తి కలిగిన కాపరులు. లూకా 2:16
- ఆయనను ప్రచురముచేస్తూ ఆరాధించుటకు వెళ్లారు. లూకా 2:17; 1కొరి11:26
- విన్నవాటిని కన్నవాటిని జ్ఞాపకం చేసుకుంటూ ఆరాధించారు. లూకా 2:20
- దేవుడిని మహిమపరుస్తూ స్తోత్రము చెల్లిస్తూ ఆరాధించారు - లూకా 2:20

## 2. జ్ఞానుల ఆరాధన

- చాలా దూరమునుండి ప్రభువుని ఆరాధించుటకు వచ్చినవారు. - మత్తయి 2:2
- సాగిలపడి అనగా తమ భూలోక ఘనత, జ్ఞానం పక్కనపెట్టి ప్రభువుని ఆరాధించారు. - మత్తయి 2:11
- చూసింది శిశువును పూజించింది ప్రభువును అనగా సత్యదేవుడని గ్రహించి ఆరాధించారు. - మత్తయి 2:11
- బంగారము,సాంబ్రాణి,బోళం విలువైనవి అర్పించి ఆరాధించారు. - మత్తయి 2:11
- సాంబ్రాణి బోలము అనగా ప్రభువుకు ఇష్టమైన ప్రవర్తన, పరిమళవాసనైన ఆరాధన చేశారు. - మత్తయి 2:11

## 3. దూతల ఆరాధన

- దేవుని నామమును మహిమపరుస్తూ స్తోత్రముచేస్తూ ఆరాధించారు.- లూకా 2:14
- ఆ దూతతో మిగిలిన దూతలు కలిసి ఆరాధించారు అనగా ఐక్యతలో ఆరాధించారు. - లూకా 2:13
- దేవునికి ఇష్టమైన మనుషులకు కలిగే ఆశీర్వాదమును(రక్షణను) బట్టి ఆరాధించారు. - లూకా 2:14